# దహన సహకారి.. ఆమ్లాన్ని ఏర్పరిచేది

పోటీ పరీక్షల ప్రత్యేకం
కెమిస్ట్రీ




### మూలకాలు

- సజాతీయ పరమాణువుల కలయిక వల్ల ఏర్పడిన అణువులు గల పదార్థమే మూలకం. **ఉదా:** హైడ్రోజన్, ఆక్సిజన్, నైట్రోజన్ మొదలైనవి.
- ఇప్పటివరకు గుర్తించిన మూలకాల సంఖ్య 118.

**మిశ్రమం**

- రెండుగానీ అంతకంటే ఎక్కువ పదార్థాలు పక్కపక్కనే ఉండి తమ సహజ ధర్మాలను కోల్పోకుండా ఏర్పడేవే మిశ్రమాలు. ఉదా: గాలి

**ఆవర్తన పట్టికలో కొత్త మూలకాలు**

- రసాయన శాస్త్రంలో కీలకంగా భావించే పిరియాడిక్ టేబుల్‌లో కొత్తగా చేర్చిన 113, 115, 117, 118 అనే నాలుగు మూలకాలకు వరుసగా నిహోనియం (Nh), మాస్కోవియం (Mc), టెన్నెస్సినే (Ts), ఒగానెస్సాన్ (Og) అని నామకరణం చేసినట్లు ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ ప్యూర్ అండ్ అప్లయిడ్ కెమిస్ట్రీ (IUPAC) జూన్ 9న ప్రకటించింది.
- 2015, డిసెంబర్‌లో కనుగొన్న నాలుగు రసాయన మూలకాలకు ఈ సంఖ్యలను IUPAC కేటాయించింది. పిరియాడిక్ టేబుల్‌లో 7వ వరుస సంపూర్ణమైంది. ప్రజా సమీక్ష కోసం దాదాపు ఐదు నెలలు అంటే 2016, నవంబర్ 8 వరకు గడువు విధించినట్లు IUPAC కౌన్సిల్ తెలిపింది.

**సమ్మేళనం**

- రెండు లేదా అంతకంటే ఎక్కువ పరమాణువుల కలయిక వల్ల ఏర్పడే నిర్మాణం.
- ఇవి ప్రధానంగా రెండు రకాలు

ఎ. సజాతీయ సమ్మేళనాలు- ఒకే రకమైన పరమాణువుల కలయిక వల్ల ఏర్పడేవి. ఉదా: $O_2$, $N_2$

బి. విజాతీయ సమ్మేళనాలు- వేర్వేరు పరమాణువుల కలయిక వల్ల ఏర్పడేవి. **ఉదా:** $H_2$, O, $HNO_3$, $H_3SO_4$

- **ఘన స్థితిలోని సమ్మేళనాలు:** సిలికా, సోడియం క్లోరైడ్
- **ద్రవ స్థితిలోని సమ్మేళనాలు:** నీరు, ఆల్కహాల్
- **వాయు స్థితిలోని సమ్మేళనాలు:** కార్బన్ డై ఆక్సైడ్, అమ్మోనియా, కార్బన్ మోనాక్సైడ్.

**భూమిలో లభించే మూలకాల శాతాలు**

| | |
|---|---|
| ఆక్సిజన్- | 45.5 శాతం |
| సిలికాన్- | 27.12 శాతం |
| అల్యూమినియం | 8.3 శాతం |
| ఇనుము- | 5.1 శాతం |
| కాల్షియం- | 3.6 శాతం |
| సోడియం- | 2.8 శాతం |
| పొటాషియం- | 2.6 శాతం |
| మెగ్నీషియం- | 2.1 శాతం |

**మానవ శరీరంలో లభించే మూలకాల శాతాలు**

| | |
|---|---|
| కార్బన్- | 50 శాతం |
| ఆక్సిజన్- | 20 శాతం |
| హైడ్రోజన్- | 10 శాతం |
| నైట్రోజన్- | 8.5 శాతం |
| కాల్షియం- | 4.5 శాతం |
| ఫాస్ఫరస్ | 2.5 శాతం |
| పొటాషియం- | 1.0 శాతం |
| ఇనుము- | 0.01 శాతం |

హైడ్రోజన్ ($H_2$)

- హైడ్రోజన్ అంటే నీటిని ఏర్పరిచేది అని అర్థం.
- దీన్ని హెన్రీ కెవిండిష్ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు.
- విశ్వంలో అత్యధికంగా (90 శాతం) లభించే మూలకం ఇదే.
- సూర్యుడు, నక్షత్రాల్లో సంలీనం చెందే వాయువు హైడ్రోజన్.
- ఇది వాటి స్వయం ప్రకాశత్వానికి కారణం అవుతుంది.
- ఇది న్యూట్రాన్‌లు ఉండని ఒకే ఒక మూలకం.
- దహనశీల వాయువు అంటారు.
- ఇది నీలి రంగులో మండి, పాప్ అని శబ్దం చేస్తుంది.
- నూనెల నుంచి వనస్పతి తయారు చేసే హైడ్రోజినేషన్ ప్రక్రియలో దీన్ని ఉపయోగిస్తారు.
- అమ్మోనియా తయారీకి $H_2$, $N_2$ వాయువులను ఉపయోగిస్తారు.

**లిథియం** (Li)

- దీని పరమాణు సంఖ్య-3
- ఇది లోహాలన్నింటిలో తేలికైంది.

**గమనిక:** లోహాలన్నింటిలో కఠినమైనది టంగ్‌స్టన్. అందుకే దాన్ని విద్యుత్ బల్బుల్లో ఫిలమెంటుగా ఉపయోగిస్తారు.

- విద్యుత్ బల్బుల్లో నైట్రోజన్ వాయువును నింపుతారు.
- ఫ్లోరోసెంట్ బల్బుల్లో మెర్క్యూరీ భాష్పం, ఆర్గాన్ వాయువుల మిశ్రమాన్ని నింపుతారు.
- విద్యుత్ బల్బులను ఫ్లింట్ గాజుతో తయారు చేస్తారు.

**బెరీలియం** (Be)

- దీని పరమాణు సంఖ్య 4
- బెరీలియం ఆక్సైడ్‌ను అణు రియాక్టర్లలో మితకారిగా వాడతారు.

**బోరాన్** (B)

- దీని కడ్డీలను అణురియాక్టర్లలో నియంత్రణ కడ్డీలుగా వాడతారు.
- బోరిక్ ఆమ్లం ఫార్ములా ($H_3\ BO_3$). దీన్ని యాంటీ సెప్టిక్‌గా ఉపయోగిస్తారు.

**కార్బన్** (C)

- మూలకాలన్నింటిలోకి అత్యధిక సమ్మేళనాలను ఏర్పరిచేది కార్బన్.
- మూలక పరమాణువులు ఒకదానికొకటి కలిసి గొలుసుల్లాంటి సమ్మేళనాలను ఏర్పరిచే స్వభావాన్ని 'కాటనేషన్' అంటారు.
- మూలకాలన్నింటిలో అత్యధిక కాటనేషన్ స్వభావం ఉన్న మూలకం కార్బన్.
- కార్బన్ రూపాంతరమైన డైమండ్ ప్రకృతిలో లభించే పదార్థాలన్నింటిలో కఠినమైంది.
- కార్బన్ మరో రూపాంతరం గ్రాఫైట్.
- ఇది అలోహం అయినా విద్యుత్ వాహకత కలిగి ఉంటుంది.

**నైట్రోజన్** ($N_2$)

- ఇది గాలిలో అత్యధికంగా ఉండే వాయువు.
- మొక్కల పెరుగుదలకు కావాల్సిన ముఖ్యమైన మూలకం కూడా నైట్రోజనే.
- విద్యుత్ బల్బుల్లో జడ వాతావరణం కోసం నైట్రోజన్‌ను వాటిలో నింపుతారు.
- గాలిలోని ఐదు భాగాల్లో నాలుగు భాగాలు నైట్రోజన్ వాయువు వెలువడి గాలిలో కలిసిపోతుంది.
- లెగ్యుమినేసి మొక్కలు గాలి నుంచి నైట్రోజన్‌ను గ్రహించి దాన్ని నైట్రేట్ల రూపంలో నిల్వ చేస్తాయి.

**ఆక్సిజన్** ($O_2$)

- ఆక్సిజన్ అంటే ఆమ్లాన్ని ఏర్పరిచేదని అర్థం.
- దీన్ని షీలే 1772లో గుర్తించాడు. ప్రీస్టిలీ అనే శాస్త్రవేత్త దీన్ని 1774లో ఒక మూలకంగా కనుగొన్నాడు. ఈ వాయువునకు లెవోయిజర్ అనే శాస్త్రవేత్త 1775లో ఆక్సిజన్ అనే పేరు పెట్టాడు.
- భూమి పొరల్లో అత్యధికంగా ఉండే మూలకం ఇది.
- ఇది దహన సహకారి వాయువు. అంటే పదార్థాలు మండటానికి సహకరిస్తుంది.
- మొక్కలు, జంతువులు శ్వాసించడానికి ఆక్సిజన్ అవసరం.
- మొక్కలు సూర్యరశ్మితో కిరణజన్య సంయోగ క్రియ జరిపినప్పుడు ఆక్సిజన్ వాయువు విడుదలవుతుంది.
- గాలిలో 1/5వ వంతు ఆక్సిజన్ ఉంటుంది.
- ఆక్సిజన్, హైడ్రోజన్లను కలిపి మండించినప్పుడు ఆక్సీ హైడ్రోజన్ జ్వాల ఏర్పడుతుంది. ఈ జ్వాల $2200^0$ సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతను ఇస్తుంది.
- ఆక్సిజన్, ఎసిటిలీన్ వాయువులు కలిసి ఆక్సీ ఎసిటిలీన్ జ్వాలను ఇస్తాయి. ఇది $3300^0$ సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతను ఇస్తుంది.
- గాజు బ్లోయింగ్ ప్రక్రియలో ఆక్సీ ఎసిటిలీన్ జ్వాలను ఉపయోగిస్తారు.
- రోగులు, పర్వతారోహకులు, సముద్రంలో లోతుగా వెళ్లే నావికులు శ్వాస కోసం ఆక్సిజన్, హీలియం మిశ్రమాన్ని ఉపయోగిస్తారు.

**ఫ్లోరిన్** (F)

- దీన్ని సూపర్ హాలోజన్ అని పిలుస్తారు.
- మూలకాలన్నిట్లోకి అత్యధిక రుణ విద్యుదాత్మకత ఉన్న మూలకం.
- ఇది దంతాల్లో పింగాణి ఏర్పడేందుకు అవసరం.
- అలోహాలన్నిట్లో అత్యధిక చర్యాశీలత కలిగి ఉంటుంది.
- నీటిలో ఫ్లోరిన్ గాఢత 3 మిల్లీ గ్రా./లీటరు కంటే ఎక్కువైతే ఫ్లోరోసిస్ వ్యాధి వస్తుంది.
- దీంతో ఎముకలు బలహీనమై దంతాలపై పసుపుచారలు ఏర్పడతాయి.
- నల్లగొండ, ప్రకాశం జిల్లాల్లో ఫ్లోరైడ్ సమస్య అధికం.
- నీటి నుంచి ఫ్లోరిన్‌ను తొలగించే అతి చవకైన పద్ధతిని నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ కనుక్కొంది.
- ఈ పద్ధతిని మొదట నల్లగొండలో ప్రయోగించడంతో దీనికి 'నల్లగొండ విధానం' అనే పేరు వచ్చింది.
- ఇందులో ఫ్లోరైడ్ నీటికి ఒక వరుసలో బ్లీచింగ్ పౌడర్, సున్నం, పటిక కలుపుతారు.
- ఫ్లోరైడ్ అవక్షేపం రూపంలో పాత్ర అడుగు భాగంలోకి చేరుకుంటుంది.

**సోడియం** (Na)

- దీన్ని కిరోసిన్‌లో నిల్వ చేస్తారు. సోడియం చల్లటి నీటితో చర్య జరిపినప్పుడు హైడ్రోజన్ వాయువు వెలువడుతుంది.

$$2Na+2H_2\ O \dashrightarrow 2NaOH+H_2$$

- సోడియం లోహాన్ని కృత్రిమ రబ్బరు తయారీలో ఉత్ప్రేరకంగా ఉపయోగిస్తారు.
- ద్రవ సోడియంను అణు రియాక్టర్లలో శీతలీకరణిగా వాడతారు.

**మెగ్నీషియం** (Mg)

- మొక్కల్లోని ఆకుల్లో ఉండే హరిత రేణువుల్లో మెగ్నీషియం లోహం ఉంటుంది. దీనివల్ల ఆకులు పచ్చరంగును కలిగి ఉంటాయి.
- మానవ శరీరంలోని రక్తంలో హీమోగ్లోబిన్ ఐరన్ లోహాన్ని కలిగి ఉంటుంది. అందుకే రక్తం ఎర్రగా ఉంటుంది.
- రక్తంలోని ఐరన్ లోపం వల్ల వచ్చే జబ్బును 'ఎనీమియా' అంటారు.

**అల్యూమినియం** (Al)

- ఇది ఆవర్తన పట్టికలో 3వ గ్రూప్ మూడో పీరియడ్‌లో ఉండే మూలకం.
- దీన్ని సిల్వర్ పెయింట్ తయారీలో ఉపయోగిస్తారు. పెయింట్‌లో సిల్వర్ శాతం సున్నా.
- అల్యూమినియం పొడిని లిన్‌సీడ్ ఆయిల్‌తో కలిపినప్పుడు సిల్వర్ పెయింట్ తయారవుతుంది.
- భూమి పొరల్లో అత్యధికంగా లభించే లోహం అల్యూమినియం. దీని ధాతువు- బాక్సైట్.
- ఈ బాక్సైట్ రెండు రకాలుగా ఉంటుంది. ఎర్ర బాక్సైట్, తెల్ల బాక్సైట్.
- అల్యూమినియం పొడి, అమ్మోనియం నైట్రేట్ మిశ్రమాన్ని అమ్మోనాల్ అంటారు. దీన్ని పేలుడు పదార్థంగా ఉపయోగిస్తారు.

**సిలికాన్** (Si)

- ఈ మూలకాన్ని ట్రాన్సిస్టర్లలో అర్ధ లోహంగా ఉపయోగిస్తారు.
- కంప్యూటర్ యుగంలో ఈ మూలక ప్రాధాన్యం ఎక్కువ.
- ఎందుకంటే కంప్యూటర్ చిప్స్ లేదా మైక్రోప్రాసెసర్ల తయారీలో దీన్ని ఉపయోగిస్తారు.
- సోలార్ సెల్స్ తయారీకి కూడా ఈ మూలకాన్ని ఉపయోగిస్తారు.
- సిలికాన్ మూలకం అయితే సిలికా సమ్మేళనం. సిలికా అనేది సిలికా, ఆక్సిజన్ల సమ్మేళనం.
- దీని ఫార్ములా ($SiO_2$) సిలికాజెల్ అనే పదార్థం తేమను త్వరగా గ్రహిస్తుంది.
- అందువల్ల మందు సీసాల్లో తేమను గ్రహించడానికి చిన్న ప్యాకెట్ రూపంలో సిలికాజెల్‌ను ఉపయోగిస్తారు.

**ఫాస్ఫరస్** (P)

- దీనిలో ముఖ్యంగా రెండు రకాలు ఉంటాయి. ఒకటి తెల్ల ఫాస్ఫరస్, రెండోది ఎర్ర ఫాస్ఫరస్.
- తెల్ల ఫాస్ఫరస్‌కు ఫాస్ఫరస్ రూపాలన్నింటి కంటే అధిక చర్య శీలత ఉంది.
- నీటిలో నిల్వ చేసే అలోహం తెల్ల ఫాస్ఫరస్.
- ఇది గాలిలోకి వెళ్లగానే ఆక్సిజన్‌తో మండిపోయి ఫాస్ఫరస్ పెంటాక్సైడ్‌ను ఏర్పరుస్తుంది.
- ఎర్ర ఫాస్ఫరస్‌ను అగ్గిపెట్టెల పరిశ్రమలో ఉపయోగిస్తారు.
- తెల్ల ఫాస్ఫరస్, జింక్ ఫాస్ఫేట్‌లను ఎలుకల మందుగా ఉపయోగిస్తారు.
- అగ్గిపుల్ల తలలో పొటాషియం క్లోరైట్, యాంటిమోని సల్ఫైడ్, జిగురు ఉంటుంది.
- అగ్గిపెట్టె గీసే ప్రదేశంలో ఎర్ర ఫాస్ఫరస్, యాంటిమోని సల్ఫైడ్, మెత్తని గాజు ముక్కల పొడి ఉంటాయి.
- అగ్గిపుల్ల గీసినప్పుడు వేడికి పొటాషియం క్లోరైట్ వియోగం చెంది ఆక్సిజన్ వాయువు వెలువడుతుంది. అందుకే అగ్గిపుల్ల వేగంగా కాంతితో మండుతుంది.

**సల్ఫర్** (S)

- సల్ఫర్ ప్రకృతిలో అనేక రూపాల్లో దొరుకుతుంది.
- దీని రూపాలన్నింటిలో స్థిరమైంది, రాంబిక్ సల్ఫర్ దీనిలో అణువులు ఉంటాయి.
- ఈ అణువులు కిరీటం లేదా పడవ ఆకారంలో ఉంటాయి.
- దీన్ని రబ్బరు వల్కనైజేషన్ ప్రక్రియలో ఉపయోగిస్తారు.
- రబ్బరుకు సల్ఫర్ కలిపి 100 శాతం నుంచి 150 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు వేడి చేసినప్పుడు వల్కనైజ్డ్ రబ్బరు ఏర్పడుతుంది. ఇది గట్టిగా ఉండి ఎక్కువ కాలం మన్నుతుంది.
- ఉల్లిపాయలు కోసినప్పుడు ఘాటైన వాసన వచ్చి కంటి నుంచి నీరు వస్తుంది. దీనికి కారణం ఉల్లిపాయల్లో ఉన్న సల్ఫర్ సమ్మేళనాలు.
- పొటాషియం నైట్రేట్, సల్ఫర్, చార్‌కోల్ పొడి మిశ్రమాన్ని గన్‌పౌడర్ అంటారు.
- వెల్లుల్లి, అల్లం కూడా ఘాటైన వాసనలు కలిగి ఉండటానికి కారణం వాటిలో ఉండే సల్ఫర్ సమ్మేళనాలే.

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో....

**హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డీపీఆర్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 14
- **పోస్టులు:** కన్సల్టెంట్, రీసెర్చ్ అసిస్టెంట్
- **అర్హతలు:** పోస్టును బట్టి సంబంధిత విభాగాల్లో ఎంబీఏ, పీజీ (అగ్రికల్చర్), పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 18
- **వెబ్‌సైట్:** http://career.nirdpr.in

### నిజామాబాద్ డీఎంహెచ్‌వోలో...

**నిజామాబాద్‌లోని మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన జిల్లాలోని ప్రభుత్వాస్పత్రుల్లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 13
- **పోస్టులు:** మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్
- **అర్హతలు:** ఎంబీబీఎస్, బీఏఎంఎస్, బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం ఉత్తీర్ణత
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 9
- **వెబ్‌సైట్:**http://https//nizamabad.telangana.gov.in

### హాల్‌లో....

**హైదరాబాద్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 57
- **పోస్టులు:** డిప్లొమా టెక్నీషియన్, ఆపరేటర్
- **విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కెమికల్, ఫిట్టర్, పెయింటర్, టర్నర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 24
- **వెబ్‌సైట్:**https://hal-india.co.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ ప్రత్యేకం : కరెంట్ అఫైర్స్, తెలంగాణ చరిత్ర- సంస్కృతి కోసం కోడ్‌ను స్కాన్ చేయండి.

# 'తిమిరంతో సమరం' రచనకు దక్కిన అవార్డు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
చరిత్ర బిట్స్

### తెలంగాణ ఉద్యమ చరిత్ర

**1. తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన ముఖ్యమైన సదస్సులు, అవి జరిగిన తేదీలను జతచేయండి.**
ఎ. భువనగిరి సభ — 1. 1997, జనవరి 10
బి. సూర్యాపేట డిక్లరేషన్ — 2. 1997, డిసెంబర్ 29
సి. అశోక టాకీస్ సదస్సు — 3. 1997, మార్చి 9
డి. వరంగల్ డిక్లరేషన్ — 4. 1997, ఆగస్టు 11
1) ఎ-3, బి-4, సి-1, డి-2
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**2. కింది వాటిలో గద్దర్ రచించిన పాటలను గుర్తించండి.**
ఎ. నన్ను కన్న నా కన్నతల్లిరో తెలంగాణ
బి. అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా
సి. పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా
డి. నాగేటి సాళ్లల్ల నా తెలంగాణ
1) ఎ, బి, సి   2) బి, సి, డి
3) ఎ, సి, డి   4) పైవన్నీ సరైనవే

**3. కింది సంస్థలు, పార్టీలు అవి స్థాపించిన సంవత్సరాలను జతపరచండి.**
ఎ. జై తెలంగాణ పార్టీ — 1. 2010
బి. తెలంగాణ సంఘర్షణ సమితి — 2. 1997
సి. తెలంగాణ ప్రజాఫ్రంట్ — 3. 1984
డి. తెలంగాణ పార్టీ — 4. 2006
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-2, సి-4, డి-1
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-2, బి-4, సి-1, డి-3

**4. కింది వాటిలో చుక్కా రామయ్య రచనలను గుర్తించండి.**
ఎ. బడి పంతుళ్లకు రాజకీయాలు ఎందుకు
బి. చదువులో సగం
సి. మేము సైతం   డి. తెలంగాణ
1) ఎ, బి   2) బి, డి
3) సి, డి   4) పైవన్నీ సరైనవే

**5. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు మద్దతుగా వివిధ దేశాల్లో ప్రారంభమైన సంస్థలను వాటి స్థాపకులను జతపరచండి.**
ఎ. తెలంగాణ ఎన్ఆర్ఐ ఫోరం — 1. కే సుబ్బారావు
బి. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌతాఫ్రికా — 2. వేణుగోపాల్
సి. తెలంగాణ నాన్ రెసిడెంట్ అసోసియేషన్ — 3. నూకల వెంకటేశ్వర రెడ్డి
డి. మెల్‌బోర్న్ తెలంగాణ ఫోరం — 4. వెంకట యోగి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-4, డి-3
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**6. 2006లో 32 ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటైన తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి స్థాపనలో కీలకంగా ఉన్న వారిని గుర్తించండి.**
ఎ. వి. పాండురంగారావు
బి. ఆకుల భూమయ్య
సి. చిక్కుడు ప్రభాకర్
డి. పాశం యాదగిరి
1) ఎ, బి, సి   2) బి, సి, డి
3) ఎ, సి, డి   4) పైవన్నీ సరైనవే

**7. తెలంగాణ ప్రజాఫ్రంట్‌కు సంబంధించి కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
ఎ. ఆకుల భూమయ్య - అధ్యక్షుడు
బి. నల్లమాను కృష్ణ - జనరల్ సెక్రటరీ
సి. విమలక్క - ఉపాధ్యక్షులు
డి. వేదకుమార్ - కన్వీనర్
1) ఎ, బి   2) బి, సి, డి
3) బి, సి   4) బి

**8. తెలంగాణ సాధించడానికి ప్రొఫెసర్ కే జయశంకర్ ప్రతిపాదించిన మూడు ప్రధాన అంశాలు ఏవి?**
1) రాస్తారోకో, ఆర్థిక మూలాలను నిరోధించడం, పార్లమెంట్‌లో బిల్లు
2) మిలియన్ మార్చ్, సకలజనుల సమ్మె, సాగరహారం
3) తెలంగాణ ఎమ్మెల్సీల రాజీనామా, రాజ్యాంగ సంక్షోభం, జాతీయ పార్టీల ఆమోదం
4) అవగాహన, ఉద్యమం, రాజకీయ ప్రక్రియ

**9. కింది తెలంగాణ ప్రాంతీయ సంస్థలు, వాటి నాయకులను జతపరచండి.**
ఎ. నవ తెలంగాణ పార్టీ — 1. ఆలె నరేంద్ర
బి. తెలంగాణ జనసభ — 2. టీ ఎన్ సదాలక్ష్మి
సి. తెలంగాణ సాధన సమితి — 3. దేవేందర్ గౌడ్
డి. తెలంగాణ ప్రజా సమితి — 4. ఆకుల భూమయ్య
1) ఎ-3, బి-4, సి-1, డి-2
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**10. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
1) ఉస్మానియా యూనివర్సిటీ ఫోరం ఫర్ తెలంగాణ - డా. జీ లక్ష్మణ్
2) తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ - టీ ప్రభాకర్
3) తెలంగాణ సంఘర్షణ సమితి - తోట ఆనందరావు
4) తెలంగాణ లెజిస్లేటర్స్ ఫోరం - వీ గణపతి రావు

**11. జతపరచండి.**
ఎ. ఎస్ నారాయణ. బీ — 1. కుబుసం
బి. నరసింగరావు. బీ — 2. నిమజ్జనం
సి. టీ మాధవరావు — 3. మా భూమి
డి. శ్రీనాథ్ — 4. చిల్లర దేవుళ్లు
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-3, సి-4, డి-1
3) ఎ-4, బి-2, సి-3, డి-1
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**12. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
1) నగర భేరి - బెల్లయ్య నాయక్
2) తుడుం దెబ్బ - నరసింహారావు
3) తెలంగాణ ప్రజా ఫ్రంట్ - గద్దర్
4) తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ - ఆకుల భూమయ్య

**13. కింది పాటలను రచయితలతో జతపరచండి.**
ఎ. ఉస్మానియా క్యాంపస్‌లో — 1. గద్దర్
బి. అమ్మా తెలంగాణమా — 2. దరువు ఎల్లన్న
సి. వీరులారా వందనం — 3. గూడ అంజయ్య
డి. అయ్యోనివా నువ్వు — 4. అభినయ శ్రీనివాస్
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-4, సి-1, డి-2
3) ఎ-4, బి-1, సి-2, డి-3
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**14. కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.**
ఎ. ప్రథమంగా దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు పొందిన తెలంగాణ నటుడు - పైడి జయరాజ్
బి. తెలంగాణ వారు గర్వించే ఛాయ చిత్రకారులు - రాజన్ బాబు
సి. మంచి సినిమా కథ వస్తువు - హైదరాబాద్‌లోని వేశ్యల కథ
డి. తెలంగాణ భాషలో సింగిడి అంటే ఇంద్రధనస్సు
1) ఎ, బి, సి   2) బి, సి, డి
3) ఎ, సి, డి   4) పైవన్నీ సరైనవే

**15. కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.**
ఎ. దాశరథి కృష్ణమాచార్య 'తిమిరంతో సమరం' రచనకు సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు
బి. 'జన తెలంగాణ' పత్రిక తెలంగాణ జన సభ అధికారిక పత్రిక
సి. డా. కే శ్రీనివాస్ 'తెలంగాణ సాహిత్య వికాసం' పుస్తకాన్ని రచించారు
డి. తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ప్రారంభించిన జర్నల్ 'మా తెలంగాణ'
1) ఎ, బి, సి   2) బి, సి, డి
3) ఎ, బి, సి, డి   4) పైవేవీ కావు

**16. 1997 ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 'ప్రాంతీయ అసమానతలు అభివృద్ధి ప్రత్యామ్నాయాలు' పేరుతో సదస్సు ఏర్పాటు చేసింది ?**
1) సెంటర్ ఫర్ తెలంగాణ రీజినల్ స్టడీస్
2) సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్
3) తెలంగాణ మహాసభ
4) ఫోరం ఫర్ ఫ్రీడం ఆఫ్ ఎక్స్‌ప్రెషన్

**17. కింది వాటిని వరుస క్రమంలో పేర్చండి.**
ఎ. బీజేపీ హైదరాబాద్ నుంచి భద్రాచలం వరకు 'పోరు తెలంగాణ' కార్యక్రమాన్ని నిర్వహించింది



బి. భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ జోడేఘాట్ నుంచి హైదరాబాద్ వరకు 'తెలంగాణ పోరు యాత్ర' చేపట్టింది
సి. తెలంగాణ ప్రజాఫ్రంట్‌ను గద్దర్ ఏర్పాటు చేశారు
డి. తెలంగాణ ధూంధాం మొదటిసారి కామారెడ్డిలో నిర్వహించారు
1) బి, ఎ, సి, డి   2) బి, ఎ, డి, సి
3) డి, సి, బి, ఎ   4) సి, డి, బి, ఎ

**18. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి వివిధ పార్టీల వైఖరులకు సంబంధించి సరైనవి జతపరచండి.**
ఎ. ఇచ్చేది మేమే తెచ్చేది మేమే — 1. టీడీపీ
బి. ఒక ఓటు రెండు రాష్ట్రాలు — 2. కాంగ్రెస్
సి. రెండు కళ్ల సిద్ధాంతం — 3. బీజేపీ
డి. ఇచ్చే శక్తి లేదు ఆపే శక్తి లేదు — 4. వైసీపీ
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-3, సి-1, డి-4
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**19. 2009, డిసెంబర్‌లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న నాయకులు వారి పార్టీలను జతపరచండి.**
ఎ. జూలకంటి రంగారెడ్డి — 1. సీపీఐ
బి. గుండా మల్లేశ్ — 2. కాంగ్రెస్
సి. బొత్సా సత్యనారాయణ — 3. సీపీఎం
డి. మోత్కుపల్లి నర్సింహులు — 4. టీడీపీ
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-3, సి-1, డి-4
3) ఎ-3, బి-1, సి-2, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**20. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. అఖిలపక్ష సమావేశంలో తెలంగాణ ఏర్పాటుకు అన్ని పార్టీలు ఏకాభిప్రాయంతో మద్దతు తెలిపాయి
బి. 2009, డిసెంబర్ 9న కేంద్ర మంత్రి చిదంబరం తెలంగాణ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు
1) ఎ   2) బి
3) ఎ, బి   4) ఎ, బి సరికావు

**21. తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీలో చేరిన ఉద్యమకారులకు సంబంధించి కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
1) కే స్వామిగౌడ్ - తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్
2) బాల నర్సయ్య - తెలంగాణ ఇంజినీర్స్ జేఏసీ
3) అద్దంకి దయాకర్ - మాల మహానాడు
4) ఎండీ మునీర్ - సింగరేణి జేఏసీ

**22. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
ఎ. 2009, డిసెంబర్ 24న తెలంగాణలోని ప్రజా సంఘాలు, పార్టీలు, ఉద్యోగ సంఘాలు కలిసి జేఏసీగా ఏర్పడ్డాయి
బి. దీనికి కన్వీనర్‌గా కోదండరాం కో కన్వీనర్‌గా మల్లేపల్లి లక్ష్మయ్య ఎన్నికయ్యారు
1) ఎ   2) బి
3) ఎ, బి   4) ఎ, బి, సరికావు

**23. సకల జనుల సమ్మె గురించి కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
1) కరీంనగర్‌లో జరిగిన సభలో టీజేఏసీ ఈ నిర్ణయాన్ని తీసుకుంది
2) 2011, సెప్టెంబర్ 13 నుంచి అక్టోబర్ 24 వరకు 42 రోజులు ఉద్యోగులు సమ్మె చేశారు
3) 2011, సెప్టెంబర్ 24న రైలు రోకో కార్యక్రమం నిర్వహించారు
4) 2011, అక్టోబర్ 1న ఢిల్లీ బాపూఘాట్ దగ్గర మౌన ప్రదర్శన

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.1 | 2.1 | 3.4 | 4.1 |
| 5.2 | 6.2 | 7.1 | 8.4 |
| 9.1 | 10.3 | 11.2 | 12.4 |
| 13.3 | 14.4 | 15.3 | 16.2 |
| 17.3 | 18.2 | 19.3 | 20.3 |
| 21.1 | 22.3 | 23.4 | |



డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్